మల్లేపల్లి లక్ష్మయ్య

(మే 17,1998 ప్రజాతంత్ర వార పత్రిక నుండి)

# హింసపై మీమాంస



ఈ రోజు ఎపిసిఎల్‌సి లో జరుగుతున్న చర్చకు నేపథ్యం ఏమిటి? ఈ అభిప్రాయ భేదాలు కేవలం ఎపిసిఎల్‌సి నాయకుల మెదళ్ళ నుంచి మాత్రమే పుట్టాయా? ప్రజా ఉద్యమాలు, వాటికి ప్రభావం అవుతున్న ప్రజల ప్రమేయం ఏమైనా ఉన్నదా? అంశాలను ఒకసారి గుర్తు చేసుకోవాలి.

రెండున్నర దశాబ్దాలుగా రాష్ట్రంలో పౌర హక్కుల కోసం నిర్విరామంగా పనిచేసిన ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం (ఎపిసిఎల్‌సి) నేడు తీవ్రమైన ఆచరణ వైరుధ్యాలను ఎదుర్కొంటున్నది. ఇటీవల గుంటూరు పట్టణంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో విభేదాలపై చర్చలు జరిగాయి. ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి కె.బాలగోపాల్, ఇతర రాష్ట్రస్థాయి నాయకులు సంస్థలో రావాల్సిన మార్పుల గురించి చేసిన ప్రతిపాదనలను మెజారిటీ సభ్యులు తోసిపుచ్చారు. ఈ విషయంపై ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరిపి ఓటింగ్ ద్వారా ఒక విధానాన్ని రూపొందించుకున్నారు. సంస్థ ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరిపి ఒక విధానాన్ని ఏర్పరుచుకున్న తర్వాత అదనంగా దాని మీద చర్చ జరిగే అవసరంలేదు. అయితే ఈ చర్చలు నిజంగా ఒక సంస్థలోనే పుట్టి అక్కడకే పరిమితమైనవిగా ఉంటాయా? సమాజం మీద ఎటువంటి ప్రభావాన్ని చూపిస్తాయనే అంశం మీద కొంతవరకైనా దృష్టి సారిస్తే మంచిది.

ఈ రోజు ఎపిసిఎల్‌సి లో జరుగుతున్న చర్చకు నేపథ్యం ఏమిటి? ఈ అభిప్రాయ భేదాలు కేవలం ఎపిసిఎల్‌సి నాయకుల మెదళ్ళ నుంచి మాత్రమే పుట్టాయా? ప్రజా ఉద్యమాలు, వాటికి ప్రభావితం అవుతున్న ప్రజల ప్రమేయం ఏమైనా ఉన్నదా? అంశాలను ఒకసారి గుర్తు చేసుకోవాలి.

ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం 1970 దశకం మొదటి భాగంలో ఆవిర్భవించింది. ఆ రోజు శ్రీకాకుళం రైతాంగ పోరాటం ఎదుర్కొంటున్న తీవ్ర నిర్బంధాన్ని, ప్రజలపై అప్పటి ప్రభుత్వం అమలు జరుపుతున్న పాశవిక దమనకాండ నిరోధించడానికి, దానికి వ్యతిరేకంగా ప్రజల, ప్రజాస్వామ్య వాదుల మద్ధతును కూడ గట్టడానికి ఒక ప్రజాస్వామిక హక్కుల సంస్థ కావాల్సి వచ్చింది. ఈ సంస్థను కూడా ఆనాటి విప్లవ పార్టీల చొరవతో కొంతమంది మేధావులు ఏర్పాటు చేశారు. దానికి ప్రప్రథమ అధ్యక్షుడు మహాకవి శ్రీశ్రీ. అయితే దానిలో ప్రధానంగా న్యాయవాదులు ప్రముఖ పాత్ర వహించారు. వారిలో కన్నభిరన్, పత్తిపాటి వెంకటేశ్వర్లు ముఖ్యులు. వారితో పాటు విద్యావేత్తలు, కవులు, డాక్టర్లు, ఇతర ప్రజా ఉద్యమాల కార్యకర్తలు ఈ సంఘంలో చేరారు. ఎపిసిఎల్‌సి పాత్ర ప్రముఖంగా కనిపించింది ఎమర్జెన్సీ తర్వాతనే. ఎమర్జెన్సీలో ఎన్‌కౌంటర్ పేరుతో విప్లవకారులను కాల్చి చంపిన ఘటనలపై ఏర్పాటైన భార్గవ కమీషన్ ముందు సాక్షులను హాజరు పరచి నిజానిజాలను బయటకు తీయడంలో పౌర హక్కుల సంఘం కీలక పాత్ర వహించింది. దాని తర్వాత కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో ముందుకొచ్చిన రైతాంగ పోరాటం పై భుస్వాములు, గూండాలు, పోలీసులు చేసిన దాడులను వెలికి తీయడంలో కూడా 'సంఘం' చాలా కృషి చేసింది. ఒక వైపు ఇది జరుగుతుండగానే మళ్ళీ ఎన్‌కౌంటర్ల దురాగతం ప్రారంభమైంది. ఆ రోజు ఎన్‌కౌంటర్ జరిగిందంటే, మాట్లాడే వారు లేరు. పత్రికలు కూడ చొరవ తీసుకునే స్థితిలో లేవు. అప్పుడు ఎపిసిఎల్‌సి నిజనిర్ధారణ కమిటీలను ఏర్పరిచి, అసలు వాస్తవాలను బయటకు తీసుకొచ్చాయి. 1985 తరువాత 'ఎన్‌కౌంటర్' మృతుల బంధువులను మెజిస్టేరియల్ విచారణల వద్దకు తీసుకొచ్చి సాక్ష్యాలు ఇప్పించడం ప్రారంభించారు. ఈ దశలో ఎపిసిఎల్‌సి పని విధానం పోలీసులకు పెద్ద ఇబ్బందిగా తయారైంది. అప్పుడు కరీంనగర్ జిల్లా యూనిట్ చాలా చురుకైన పాత్ర వహిస్తున్నది. ఈ సమయంలోనే పెద్దపల్లి డిఎస్‌పి బుచ్చిరెడ్డిని పీపుల్స్ నక్సలైట్లు కాల్చివేశారు. దానిని సాకుగా తీసుకొని అప్పటికే కరీంనగర్ ఎపిసిఎల్‌సిలో కీలకపాత్ర వహిస్తున్న జాపా లక్ష్మారెడ్డిని పోలీసులు గుర్తు తెలియని వ్యక్తుల రూపంలో కాల్చి చంపారని, పత్రికలు, ఎపిసిఎల్‌సి తీవ్రంగా ధ్వజమెత్తాయి. అప్పటికీ ఉత్సాహంగా ఉన్న చాలా మంది ఎపిసిఎల్‌సి కార్యకర్తలకు ఇది పెద్ద షాకుగా మారింది. అంతకన్నా ముందు వరంగల్‌లో డాక్టర్ రామనాథం హత్య తెలంగాణాలో ఎపిసిఎల్‌సి ఉద్యమాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. 1985–89 వరకు ఎపిసిఎల్‌సి మీద తెలంగాణలో తీవ్ర నిర్బంధం అమలు జరిగింది. ప్రజా

**పెద్దపల్లి డిఎస్‌పి బుచ్చిరెడ్డిని పీపుల్స్ నక్సలైట్లు కాల్చివేశారు. దానిని సాకుగా తీసుకొని అప్పటికే కరీంనగర్ ఎపిసిఎల్‌సిలో కీలకపాత్ర వహిస్తున్న జాపా లక్ష్మారెడ్డిని పోలీసులు గుర్తు తెలియని వ్యక్తుల రూపంలో కాల్చి చంపారని, పత్రికలు, ఎపిసిఎల్‌సి తీవ్రంగా ధ్వజమెత్తాయి. అప్పటికీ ఉత్సాహంగా ఉన్న చాలా మంది ఎపిసిఎల్‌సి కార్యకర్తలకు ఇది పెద్ద షాకుగా మారింది. అంతకన్నా ముందు వరంగల్‌లో డాక్టర్ రామనాథం హత్య తెలంగాణాలో ఎపిసిఎల్‌సి ఉద్యమాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. 1985–89 వరకు ఎపిసిఎల్‌సి మీద తెలంగాణలో తీవ్ర నిర్బంధం అమలు జరిగింది. ప్రజా బంధు పేరుతో బాలగోపాల్‌ను కిడ్నాప్ కూడా చేశారు.**

బంధు పేరుతో బాలగోపాల్‌ను కిడ్నాప్ కూడా చేశారు. ఆ తరువాత దాడి కూడ జరిగింది. దీనితో విప్లవ రాజకీయాలకు బయట ఉండే ప్రజాస్వామిక వాదులు పౌరహక్కుల సంఘానికి దూరంగా జరిగారు. కొత్త వాళ్ళు చేరడం కూడా ఎక్కువగా జరగలేదు. సరిగ్గా ఇదే సమయంలో ఒక వైపు ఎన్‌కౌంటర్లు, రెండో వైపు ఇన్‌ఫార్మర్ హత్యలు పెరిగాయి. ఇన్‌ఫార్మర్ పేరుతో హత్యకు గురైన వాళ్లలో చాలా మంది బలహీన వర్గాలు, దళితులు కావడం కూడా చర్చనీయాంశమైంది. అప్పటికే కొంత మంది విప్లవ పార్టీల నుంచి బయటకు వచ్చి ఈ విషయంపై చర్చ కూడా లేవదీశారు. అంతే కాకుండా, ఎన్‌కౌంటర్‌లు జరిగిన ప్రదేశాలకు నిజనిర్ధారణలకు వెళ్ళిన ఎపిసిఎల్‌సి నాయకులను ఇన్‌ఫార్మర్ పేరిట హత్యకు గురైన వారి కుటుంబాల సభ్యులు నిలదీయడం మొదలైంది. దానితో పత్రికలు కూడా ఈ విషయమై నక్సలైట్ పార్టీలను విమర్శించడం కూడా మొదలయింది. ఈ ప్రభావం ఎపిసిఎల్‌సి లోని నాయకత్వ పాత్ర నిర్వహిస్తున్న చాలా మంది మీద పడింది. దాని పరిణామమే ఈ రోజు ఎపిసిఎల్‌సిలో జరుగుతున్న చర్చ.

దాని పర్యవసానమే నక్సలైట్ పార్టీలు సామాన్యులను చంపడం మానుకోవాలనే వాదన బలం పుంజుకున్నది. అది సైద్ధాంతిక రూపంలో రాజ్యహింసను ఖండించడంతో పాటు, ప్రైవేట్ హింసను కూడా ఖండించాలనే దాకా వెళ్ళింది.

ఒకవైపు ఈ చర్చ జరుగుతున్న సమయంలోనే రిటైర్డ్ ఐఎఎస్ ఆఫీసర్ ఎస్ఆర్ శంకరన్ నాయకత్వంలో కన్నభిరన్, హరగోపాల్, జయశంకర్, తారకం లాంటి ప్రముఖులు కలిసి పౌరప్రతిస్పందన వేదిక (Concerned Citizens Committee) ను ఏర్పరచినారు. బాలగోపాల్ తదితరులు ఏ అంశాలనైతే లేవనెత్తారో సరిగ్గా అదే అంశాలను మరో రూపంలో ఆ వేదిక ముందుకు తీసుకొచ్చింది.

మొత్తంగా ఈ రోజు ఎపిసిఎల్‌సి లో జరుగుతున్న చర్చ ఆంధ్రప్రదేశం అంతటా జరుగుతున్నది. ఈ విషయమై ఒక సీనియర్ న్యాయవాదిని అడగగా ' ఈ చర్చ రావడమనేది ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా జరిగింది. 1970 నుంచి 1985 వరకు నక్సలైట్లు చేసిన దాడులను ఎవ్వరు అంతగా వ్యతిరేకించలేదు. పైగా ఆమోదం కూడా ఉంది. ఎప్పుడైతే నక్సలైట్లు దాడులకు దళితులు, వెనుకబడిన కులాలు, మహిళలు టార్గెట్స్ అయ్యారో అప్పటి నుంచి ఈ నిరసన ప్రారంభమైంది. అదీ పెరిగి పెరిగి ఎపిసిఎల్‌సిలో చర్చరూపంలో బయటి కొచ్చింది' అని అభిప్రాయపడ్డారు. ఈ రోజు బాలగోపాల్ తదితర నాయకులు చేసిన వాదన వీగిపోవడంతో ఈ చర్చ ఆగిపోదు. మరింత బలం పెరిగి ఇంకొక రూపంలో బయట కొస్తుందనే అభిప్రాయాన్ని బాలగోపాల్‌ను సమర్థిస్తున్న ఒక సీనియర్ నాయకుడు వ్యక్తం చేశారు. నిజానికి పౌరహక్కుల సంఘం ఏ ఒక్క పార్టీకో, ఉద్యమానికో, సంస్థకో, సంఘానికో, 'మౌత్‌పీస్'గా ఉండకుండా,

**ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం 1970 దశకం మొదటి భాగంలో ఆవిర్భవించింది. ఆ రోజు శ్రీకాకుళం రైతాంగ పోరాటం ఎదుర్కొంటున్న తీవ్ర నిర్భంధాన్ని, ప్రజలపై అప్పటి ప్రభుత్వం అమలు జరుపుతున్న పాశవిక దమనకాండ నిరోధించడానికి, దానికి వ్యతిరేకంగా ప్రజల, ప్రజాస్వామ్య వాదుల మద్ధతును కూడ గట్టడానికి ఒక ప్రజాస్వామిక హక్కుల సంస్థ కావాల్సి వచ్చింది. ఈ సంస్థను కూడా ఆనాటి విప్లవ పార్టీల చొరవతో కొంతమంది మేధావులు ఏర్పాటు చేశారు. దానికి ప్రప్రథమ అధ్యక్షుడు మహాకవి శ్రీశ్రీ.**

స్వతంత్రంగా పనిచేయడం ప్రజాస్వామిక పౌరహక్కుల ఉద్యమానికి అవసరమని భావించే వాళ్ళ సంఖ్య ఎపిసిఎల్‌సి లోపల బయట బలంగా కనిపిస్తున్నది. అయితే మెజారిటీ సభ్యులు దానిని వ్యతిరేకించడం చాలా దురదృష్టకరమని, సిఎల్‌సి కార్యకర్త ఒకరు వ్యాఖ్యానించారు.

ఈ పరిణామం ఎపిసిఎల్‌సిని మరింత కుచించుకు పోయే విధంగా తయారు చేస్తుందనే భ్రమని చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఎపిసిఎల్‌సి నక్సలైట్ గ్రూప్‌లకు ప్రధానంగా పీపుల్స్ వార్‌కు అనుబంధ సంస్థయని పోలీసులు చేస్తున్న తప్పుడు ప్రచారానికి బలం చేకూర్చే అవకాశమున్నదని ఆంధ్రరాష్ట్రంలో పోలీసులు చేసే అన్ని రకాల అరాచక చర్యలను ఎపిసిఎల్‌సి ఎండగట్టిందనడంలో సందేహం లేదు. ముఖ్యంగా లాకప్ డెత్‌లు, మహిళలపై అత్యాచారాలు బహిరంగ పరచి జాతీయ స్థాయిలో ఒక గుర్తింపుని తీసుకొచ్చాయి. ఈ విషయం అంతర్జాతీయ స్థాయిలో ఆమ్నెస్టీ దృష్టికి కూడా తీసుకెళ్ళాయి. అదే విధంగా దళితులపై జరిగిన అత్యాచారాలు, కాలుష్యం, రాయలసీమ ముఠా కక్షలు మొదలగు అనేక అంశాల్లో ఎపిసిఎల్‌సి ముందుండి ఉద్యమాలను నడిపింది. రాష్ట్రంలో ఒక ప్రజాస్వామిక వాతావరణాన్ని కాపాడడానికి ఎపిసిఎల్‌సి చేసిన అవిశ్రాంత పోరాటానికి ఎపిసిఎల్‌సి లో జరిగిన ఈ పరిణామం కొంత ఇబ్బంది కలిగించేదిగా ఉంటుందేమోనని పలువురు అభిప్రాయపడుతున్నారు.